


# నవభూమి

## జిల్లా అనుబంధం

02 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in




# కార్మికుల సొంతింటి కల నెరవేర్చండి

- కోర్టు రోడ్డు, త్రిమాత టెంపుల్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించండి
- వీకే ఉపరితల గని సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి
- సిఏండి బలరాంతో ఎమ్మెల్యే కూనంనేని భేటీ

**కొత్తగూడెం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సొంతింటి కల నెరవేర్చేవిదంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా సంస్థకు సేవ చేసి పదవి విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను పూర్తిస్థాయిలో కేటాయించి గృహవసతి కల్పించాలని ఎమ్మెల్యే, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సంస్థ ప్రధాల కార్యాలయంలో మంగళవారం సిఏండితో సమావేశమై కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాలు, కోల్ బెల్ట్ ప్రాంతాల సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లారు. తన ప్రతిపాదనలను లేఖల రూపంలో అధికారికి అందించారు. మూడుగంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు నిలువ నీడలేని పరిస్థితులు నెలకొంటున్నాయని, కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేస్తామని గతంలో ఐటీయూసీతో జరిగిన ఒప్పందాన్ని సిఏండి చేశామన్నారు. కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం వారు నివసిస్తున్న క్వార్టర్లను వారికి కేటాయించి యాజమాన్య హక్కు కల్పించాలని కోరామని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం ఉన్న రోడ్డు బొగ్గు లారీల రాకపోకల వాళ్ళ పూర్తిగా శిథిలమైందని, తరచు ప్రమాదాలు చోటుచుకుంటున్నందున ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి, డివైడర్తోపాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా బస్టాండు సెంటర్ నుంచి త్రిమాత టెంపుల్ వరకు ఉన్న రోడ్డును కూడా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేసే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో 17 కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు ప్రతిపాదించామని అందుకు కావాల్సిన స్థలాలని యాజమాన్యం కేటాయించాలని, కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో వున్నా కమ్యూనిటీ హాళ్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనీ కోరామన్నారు. ఎంజి రోడ్డులోని సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సును ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలనీ, ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా సంస్థ ఆధ్వర్యంలో మల్టిప్లెక్సు నిర్మాణం చేపట్టాలని కోరామన్నారు. త్వరలో ప్రారంభం కానున్న వికె ఉపరితల గని నిర్వహణను సంగరేణి యాజమాన్యమే చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రేవేటు సంస్థలకు అప్పగిస్తే అడ్డుకుంటామని సిఏండికి తెలిపామన్నారు. తమ ప్రతిపాదనలపై సిఏండి సానుకూలంగా స్పందించారని, త్వరలో వీటి అమలుకు యాజమాన్యం చర్యలు చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రాజ్ కుమార్, నాయకులు కె సారయ్య, వట్టికొండ మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి, సందెబోయిన శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు రాధాకృష్ణ, రాజేశ్వర్ రావు, సూర్యనారాయణ తదితరులు వున్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

- మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు

**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 1:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ.90.50లక్షల విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తల్తెతకుండా వాటి పరిష్కారం కోసం రూ.50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ.15.50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ.25లక్షల కేటాయింపు జరిగింది. ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు



మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నిధుల విడుదలపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయం: వనమా

- నోరు జారిన బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వనమా

**కొత్తగూడెం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం నోరు జారిన వనమా. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడొస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారని, మళ్ళీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ మంత్రి, టిఆర్ఎస్ నాయకుడు వనమా వెంకటేశ్వరరావు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ వస్తుందని అనడంతో ఆయన పక్కనున్న మిగతా నేతలు షాక్ అయ్యారు. వనమా ను నిలవరించారు. వెంటనే ఆయన ఆ మాటను నిలిపివేశారు. ఆరు గ్యారెంటీల ఇస్తానని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పై కొత్తగూడెం



వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరంఅక్కడే వనమా పాత్రికేయులతో మాట్లాడారు. ఆయనతో పాటు వన్ టౌన్ వద్ద మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, చుంచుపల్లి ఎంపీపీ శాంతి తదితరులు ఉన్నారు

# సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం కీలకం

- అక్రమాలకు తావులేకుండా పథకం కొనసాగించాలి
- సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ



నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీదేవి, సివిల్ సప్లైస్ డిఏం త్రినాధ్, సీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలాద్రి, యాకుబ్, యాసిన్, వేణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ



**గుండాల ఏప్రిల్ 1 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో జీసీసీ చౌక దుకాణం ద్వారా సన్న బియ్యం ప్రజల కు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన లో బాగంగా జీసీసీ చౌక దుకాణాలు ద్వారా రాష్ట్ర వ్యాప్తగా సన్న బియ్యం ప్రారంభోత్సవంలో భాగంగా గుండాల మండల కేంద్రంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మెన్ పగడయ్య, గుండాల గ్రామ పెద్దలు మహిళలు రైతులు మీడియా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు

## స్విమ్మింగ్ శిక్షణ కొరకు ఉద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



**ఇల్లెందు ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** సింగరేణి ఇల్లందు ఏరియాలో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈత కొలను ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభిస్తున్నామని ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము అని, ఆరోగ్యంగా ఉండడానికి , మానసిక ఉల్లాసానికి ఈత అనేది చాలా చక్కటి క్రీడ అని, చాలా మంది ఉద్యోగులు సరైన శారీరక శ్రమ లేనందున అనారోగ్యం పాలవుతున్నారు. స్థానిక 24 ఏరియాలో ఉన్న ఆఫీసర్స్ క్లబ్ లోని స్విమ్మింగ్ పూల్ ను ఉపయోగించుకొనుటకు ఉత్సాహవంతులైన ఉద్యోగులకు, వారి పిల్లలకు ఈ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ఉపయోగించుకొనుటకు ఆసక్తి గల ఉద్యోగస్తులు జియం కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు సంప్రదించగలరని తెలియజేశారు

## పైసల ఆట ఆడుతున్న 16 మందిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



**టేకులపల్లి ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి :** ఊరి బయట చేలో పైసల ఆట ఆడుతున్న 16 మంది యువకులను మంగళవారం టాస్క్ ఫోర్స్, టేకులపల్లి పోలీసులు పట్టుకున్నట్లు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. వీరిలో టేకులపల్లి మండలానికి చెందిన మూడ్ పవన్, మూడ్ గణేష్, గుగులోత్ వెంకన్న, మూడ్ భాస్కర్, భూక్యా ద్వాలియా, గుగులోత్ భద్రు, బానోత్ సురేందర్, అంగోత్ తులసిరామ్, చాపల వెంకన్న, జూలూరుపాడుకు చెందిన తేజవత్ నర్సింహా, మస్తాన్, గొడుగు వీరబాబు, జంగం రాము, భూక్యా అజయ్, గూగులోతు గోపాల్, భాదవత్ శివ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. వీరి నుంచి 60 వేల రూపాయలు, 9 మోటారు సైకిళ్ళు, ఒక కారును స్వాధీన పరుచుకొని, సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు

# అలరించిన వేమన శతక పద్య అవధానం

### ■ ఆకట్టుకున్న కవి సమ్మేళనం





**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 1 :** శ్రీ గాయత్రి, శ్రీ లలితా సమేత, జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వంశీ,పోతురాజుల వేమన శతక అవధానం ఆహూతులను అలరింపచేసాయి. ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో పి.వి.రమణమూర్తి పర్యవేక్షణలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు సామాజిక అంశాలు నేపథ్యంగా కవితలు,గేయాలు,పద్య రచనలను ఆలపించారు. సమాజంలో పెరుగుతున్న అశాంతి, హింస,చిన్నారులపై హత్యాచారాలు, పర్యావరణం, సంస్కృతి సంప్రదాయాలు, వర్తమాన రాజకీయాలు తదితర అంశాలపై రాసిన కవితలు ఆహూతులను ఆలోచింపచేసాయి. కవి సమ్మేళనంలో చిమ్మపూడి కళ్యాణశర్మ, పి.వి.యస్. మల్లికార్జున రావు, ఆర్వీ రమణమూర్తి, సత్య సాయిరాం, ఎన్.సి.హెచ్ శేషాచార్యులు, సోమరాజు శివరామ్ ప్రసాద్ (రామప్ప), మాదిరాజు మాలతి,అయ్యదేవర శేషగిరిరావు, బి.గీతాకుమారి, రమణారావు, మధుసూదన రాజు తదితరులు తమ కవితా పఠనం చేసారు. కవి సమ్మేళనం అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు ఆవుల పోతురాజు, కడమంచి వంశీ వేమన శతకం పై అష్టావధానం చేసి ఆహూతుల ప్రశంసలు అందుకున్నారు.ఎనిమిది అంశాలలో పృచ్ఛకులు అడిగిన సమస్యలకు శతక పద్యాల ఆధారంగా సమాధానాలు చెప్పి మెప్పించారు. ఉపాధ్యాయినులు రమాదేవి, రజనీదేవిల ఆధ్వర్యంలో ఈ అవధాన ప్రదర్శన జరిగింది. కవులను,శతక పద్య అవధానులను శాలువాలతో సత్కరించారు. చివరగా బూర్గుల రవిశాస్త్రి విశ్వావసు ఉగాది పంచాంగం శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కొడిమెల అప్పారావు, ఎస్.ఎల్,నరసింహారావు, మాదిరాజు పుల్లారావు,శర్మ తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్-1సాధించిన ప్రమోద్ సాయి

### ■ నెరవేరిన అమ్మకల



**సత్తుపల్లి, నవభూమి ఏప్రిల్ 1 :** అమ్మకు తన కొడుకును సివిల్ సర్వెంట్ కావాలని కోరిక గ్రూప్1సాధించి అమ్మ కోరిక నెరవేర్చాడు ఆకొడుకు. ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా ఎస్ టి కోటాలో పదవ ర్యాంకు సాధించాడు. సత్తుపల్లి పట్టణంలో విద్యాభ్యాసం చేసిన తాటి ప్రమోద్ సాయి గ్రూప్-1పోస్ట్ సాధించాడు. మండల పరిధిలో గల కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ గా పని చేస్తున్న తాటి సుదర్శనమ్మ పెద్ద కుమారుడే ప్రమోద్ సాయి.రెండో కుమారుడు ప్రదీప్ చంద్ర.వీరి స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లోని తాటి సుబ్బన్న గూడెం. అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ మచ్చ నాగేశ్వరరావుకు మేనల్లుడు ప్రమోద్ చంద్ర ప్రాథమిక విద్యాభ్యాసం విద్యాభ్యాసం సత్తుపల్లి లోని వి.వి. విద్యాలయంలో కొనసాగింది. ఇంజనీరింగ్ విద్య హైదరాబాదు వి.యన్.ఆర్.విజ్ఞాన జ్యోతిలో పూర్తి చేసారు. తండ్రి తాటి రామచంద్రరావు పిల్లలు చిన్న వయసులో ఉన్నపుడే చనిపోవడంతో అమ్మ సంరక్షణలో పెరిగారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్-1ఫలితాలలో 464మార్కులు(హాల్



టికెట్ నెంబర్-240916327) సాధించాడు. రాష్ట్ర ర్యాంకు 317 కాగా యస్.టి. (ఆదివాసి కోయ )సామాజిక వర్గంలో జోన్-1లో 10 వ ర్యాంకు సాధించారు. గ్రూప్-1పరీక్షలకు ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా తాను ఇంటి వద్ద ఉండి చదివానన్నాడు.ఢిల్లీ లోని వాజిరం కోచింగ్ సెంటర్ లో ఐఏయస్.శిక్షణ తీసుకుంటున్న సమయంలో 2018లో ఏక్సిడెంట్ కారణంగా తీవ్ర గాయాలయ్యి 6సంవత్సరాల విలువైన కాలాన్ని ఆసుపత్రిలో వైద్య చికిత్స కారణంగా కోల్పోయానన్నారు. ఐనప్పటికీ ఆత్మ విశ్వాసం కోల్పోకుండా తనకు తాను ధైర్యం చెప్పుకుంటూ అమ్మ ప్రోత్సాహంతో చదివి మెయిన్స్ కు క్వాలిఫై అయ్యానన్నారు.నేను సివిల్ సర్వెంట్ కావాలన్నది అమ్మ కల. గ్రూప్1సాధించి అమ్మ కలను నెరవేర్చానని ప్రమోద్ సాయి సంతోషం వ్యక్తం చేశాడు

# వన్ టౌన్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి వనమా ఫిర్యాదు

**కొత్తగూడెం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** ఆరు గ్యారెంటీల ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం అక్కడే వనమా పాత్రికేయులతో మాట్లాడారు. 420 వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దాన నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల అసహ్యించుకుంటున్నారని వనమా ధ్వజమెత్తారు. హెచ్ సి యు భూములను అక్రమంగా అర్ధరాత్రి పూట బుల్డోజర్లతో ఖాళీ చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిరసనగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మందర్ బండారి, మాజీ మున్సిపల్ కోఆప్షన్



సభ్యులు దూడల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోతి, సాగర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు బత్తుల మధు చంద్ బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ (సంపు), నాగబాబు, రాజేంద్రప్రసాద్, జానీ, తాండ్ర శీను, కరాటే శీను పాల్గొన్నారు

నవభూమి


## 3వ రోజు శ్రీదేవి వసంత నవరాత్రులు









**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో మంగళవారం శ్రీ అమ్మవారి వసంత నవరాత్రోత్సవముల భాగంగా మూడవ రోజు వైభవంగా నిర్వహించారు. ఉదయం 5:00 గంటలకు నాద నీరాజనం, శ్రీ చక్రార్చన, సూర్య నమస్కారములు, చండీ సప్తసతీ పారాయణం, మహన్యాస పూర్వక, ఏకాదశ రుద్రాభిషేకము, శ్రీ సూక్త పారాయణ, హెూమము, ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి పంచామృతా భిషేకం ఆకు పూజ నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన, అనంతరం 2:30 గంటల నుండి మల్లెపూలతో లక్ష సుమార్చిన, శ్రీ లలితా సహస్ర నామ హవ నము నిర్వహించారు. సాయంత్రం 7:30 గంటలకు నీరాజన మంత్రపుష్పము, ప్రసాదముల వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు దేవస్థాన అర్చకులు, రుత్వికులు, సిబ్బంది పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.

## పదోన్నతిపై వెళుతున్న ఎస్వోటుజియం రఘుపతికి ఆత్మీయ సన్మానం

**రామగిరి ఏప్రిల్ 01 నవభూమి:**-మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో రామగుండం-3 ఏరియాలో ఎస్వోటుజియం గా విధులు నిర్వహిస్తూ, కార్పొరేట్ కార్యాలయం హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొంది బదిలీపై వెళున్న గుంజపడుగు రఘుపతి ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో పాటు వివిధ గనులు, విభాగాధిపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం-3 ఏరియాలో సుమారు 4 సంవత్సరాల పాటు విధేయతతో, అంకిత భావంతో ఎస్వోటుజియంగా వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు

# ప్రజా పాలన ప్రభుత్వంలో అక్రమ అరెస్టులా

- సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడితే ఊరుకునేది లేదు
- విద్యార్థులపై పోలీసుల దాడులు, నిర్బంధాలను ఖండించాలి
- డివైఎఫ్ఐ మాజీ నాయకులు నిమ్మల మధు డిమాండ్



**ములకలపల్లి ఏప్రిల్ 1 నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అక్రమంగా వేలం వేస్తే చూస్తూ ఊరుకోబోమని డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు నిమ్మల మధు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అనుముల సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి విధానాన్ని నిరసిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు విద్యార్థి యువజన సంఘాలు పిలుపులో భాగంగా ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా తెల్లవారుజామున విద్యార్థి, యువజన సంఘాల నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం కాకుండా భూములను కాపాడుకోవాలని భూములను అమ్మకానికి పెడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఇకపై అక్రమ అరెస్టులు ఉండబోవని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు స్వేచ్ఛ కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తెలిపారని ఇప్పుడు మాట తప్పి ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యార్థి,యువజన నాయకులను ప్రశ్నించే గొంతులను పోలీసుల అరెస్టులతో అణిచివేయాలని చూస్తే భయపడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత పథకాల కోసం సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకారాల భూములను వేలం వేయాలని చూస్తే సహించే లేదని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ పార్లమెంట్ లో బిల్లు పెట్టి పాస్ చేసిన ఏకైక సెంట్రల్ యూనివర్సిటీ గ్రీన్ హౌస్ ఆఫ్ గా పిలుస్తారని, ఈ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలని అప్పటి భారత ప్రభుత్వం సూచించిందని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ భూములను తాకట్టు పెట్టాలని చూస్తుందని ఈ విధానాలను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యునివర్సిటీ భూములను పరిరక్షణ కోసం అమ్మకానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూన్న విద్యార్థి, విద్యార్థినిలపై విచక్షణ రహితంగా దాడులు నిర్బంధాలను ఖండించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకై భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి చరణ్, పండా రామ్ చరణ్, కీసరి స్వాతి, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతికకార్యక్రమాలు



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 1:** జమలాపురం వెంకటేశ్వర స్వామి వారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఖమ్మం పట్టణానికి చెందిన చిన్నారులు చేసిన గ్రామస్థులను ప్రేక్షకులను ఆకట్టు కున్నాయి.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులుచేసిన భరతనాట్యం, పాటల కార్యక్రమాలు వారి హావ భావాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.నటరాజ నృత్య కళాక్షేత్రము చిన్నారులు భరత నాట్యం,నృత్యాలు,వివిధ భక్తిరస పాటలకు చేసిన డాన్సులు ప్రేక్షకులను మంత్రముగ్ధు లను చేశాయి.గత సంవత్సరం కూడా ఖమ్మం నటరాజ నృత్య కళాక్షేత్రం మాస్టర్ మాధవరావు ఆధ్వర్యంలో



ఖమ్మం చిన్నారులు ఉత్తమ ప్రదర్శనలు చేశారు

# ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి

- ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలుపుదల చేయాలి




**గుండాల ఏప్రిల్ 1 నవభూమి:** దండకారణ్యంలో బలగాలను వెనక్కి రప్పించాలని ఏప్రిల్ 8న హైదరాబాదులో ధర్నా చౌక్ ఇందిరాపార్క్ వద్ద జరుగు ప్రజాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కోరింది. ఆపరేషన్ కగార్ పేరట మధ్య భారతంలో ఆదివాసి జాతి హననానికి బిజెపి కి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా అత్యాకాండ కు తెగబడుతున్నాయి. చతిస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తున్నారు. ఈ అత్యాకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హత మారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు ఆలోచన పరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని కోరుతున్నది. సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏప్రిల్ 8న రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మహానగరంలో ధర్నా చౌక్ ఇందిరా పార్క్ వద్ద ప్రజాధర్నాను తలపెట్టింది. ఈ ధర్నాలో పాల్గొని మధ్య భారతంలోని ఆదివాసి ప్రజానీకం జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ హమారా హై అంటూ అడవిని అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరొచిత పోరాటంపై క్రూర మరణకాండను నిరసిద్దామని అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం. కార్పొరేట్ సంస్థల నుండి అడవులను ఆ అడవులులోని అపారమైన సహజ సంపదలను ఖనిజ నిక్షేపాలను వనరులను పరిరక్షించడం ద్వారానే తమ జీవిత మనుగడ ఆధారపడి ఉంటుందని పోరాడుతున్న అడవి బిడ్డలకు కొండంత అండగా నిలబడదాం. వారి పోరాటాల మూలంగా షెడ్యూల్డ్ 5 షెడ్యూల్డ్ 6 లలో వారి రక్షణ కోసం ఎన్నో చట్టాలను అవకాశాలను కల్పించిన రాజ్యాంగ. రాజ్యాంగం హక్కులను కూడా కాలరాస్తున్నది ఆదివాసుల హక్కుల కు విఘాతం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఆదివాసీలు జీవిస్తున్న అటవీ ప్రాంతాలలో చట్టాలకు విరుద్ధంగా తాము ప్రమాణం చేసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన సాగుతున్నది మన హక్కులు మనం కాపాడుకోవడం కోసం ఈ నెల 8న హైదరాబాదులో జరుగు మహాధర్నా కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పూనం రంగన్న, అటికం శేఖర్, బొమ్మెర వీరన్న, యనగంటి లాజర్, యనగంటి రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు

# వార్షిక ఉత్పత్తిలో ఇల్లెందుకి మొదటి స్థానం

## వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 41.30 లక్షల టన్నులు సాధించింది 42.75 లక్షల టన్నులు

## విలేకరుల సమావేశంలో జిఎం కృష్ణయ్య



**ఇల్లెందు ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** సింగరేణి వ్యాప్తంగా 2024 - 2025 బొగ్గు ఉత్పత్తి సింగరేణి పుట్టినింట అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేసి మొదటి స్థానంలో నిలిచిందని జిఎం కృష్ణయ్య తెలిపారు. వార్షికంలో 41.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం ఉండగా 42.75 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని మంగళవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. 104 శాతంతో సింగరేణి వ్యాప్తంగా ముందున్నామని, దీనికి కృషి చేసిన కార్మికులకు, సూపర్వైజర్లకు, యూనియన్ నాయకులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. సమావేశంలో మార్చి నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం కృష్ణయ్య తెలిపారు. మార్చి-2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 5.45 లక్షల టన్నులకు గాను 3.33 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 61 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.74 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా 0.75 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.10 ఇల్లందు ఏరియా లో మొత్తం 3.58 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. మార్చి నెలలో 45 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు.

# పేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కోరం



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 1:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోరే ప్రభుత్వమని, పేద ప్రజలకు మూడు పూటలా కడుపు నింపాలనే సదుద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య అన్నారు. మండల కేంద్రమైన గార్ల లో మంగళవారం సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలకు అదనంగా మరికొన్ని పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఆచరణ సాధ్యం కాని పథకాలతో ప్రజలను ఆందోళనకు గురి చేసిందని, అలా కాకుండా పేదవారి గుండె ల్లో శాశ్వతంగా నిలిచి పోవాలన్న సంకల్పం తో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని కనకయ్య కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, తహసీల్దార్ కృష్ణ వేణి, జూనియర్ అసిస్టెంట్ శ్రీ రాం, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, గార్ల సొసైటీ డైరెక్టర్ శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో నాగవల్లి దళార్చన పూజలు

**రామగిరి ఏప్రిల్ 01 నవభూమి:**-రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో హనుమాన్ విగ్రహం వద్ద మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహానికి సింధూరం, చందనం పూసి నూతన వస్త్రాలంకరణ చేశారు.

## ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లెందు ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్ లో గల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని ఇల్లందు నియోజవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. సామాజిక సేవ చేయడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని, ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పాఠశాలలు, ప్రైవేటు వైద్యశాలలు నిత్యం రద్దీగా ఉండి విద్యార్థులు, పేద ప్రజలు నీరు కొనుక్కొని తాగాల్సిన అవసరం లేదని మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, హరి హర క్షేత్రం దేవాలయ డైరెక్టర్, సీనియర్ ఆర్యవైశ్య నాయకులు కండె రమేష్, చందా భద్రం, సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్దాల నాగరాజు, ఉపేందర్ నాథ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ పథకం పేదలకు వరం

■ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**ఏన్కూరు, నవభూమి, ఏప్రిల్:** 1 దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదలను ఆదుకుంటున్నారని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. మండల పరిధిలోని జన్నారం, తిమ్మారావుపేట గ్రామాల్లో మంగళవారం రాత్రి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పథకం అనేది పేద ప్రజల కన్నీరు తుడిచి వారి కళ్ళల్లో ఆనందం చూడాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలుపుతూ పార్టీలకతీతంగా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం ఆలోచించే రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు నవీను,శ్రీనివాస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు నాయకులు మేడా ధర్మారావు లాలు నాయక్ చీరాల నరసింహారావు పులబాల నరసింహారావు సాయిలు నాగయ్య స్వర్ణ కృష్ణయ్య మాలోతు నరసింహారావు పంతగాని నరేష్ కట్ట సత్యనారాయణ బత్తిని వెంకన్న రేగళ్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి ఐదు కింటాళ్ల బియ్యం వితరణ

**భద్రాచలం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఏ ఐ డి. ఇండియా ఫౌండేషన్ యూ ఎస్ ఏ వారి సహకారంతో భద్రాద్రి దేవస్థానం కి అందజేత. ఏప్రిల్ 6వ తేదీన దక్షిణ అయోధ్య భద్రాచలం లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణమునకు విచ్చేస్తున్న భక్తులకు అన్నదాన నిమిత్తం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ వారు 20 బస్తాలు బియ్యం ఐదు కింటాళ్ల ని భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి యల్ రమాదేవి కి జేడీ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ ఓ రమాదేవి మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ కి, అమెరికా లో ఉన్నా కూడా భద్రాచలం దేవస్థానం కి బియ్యం అందించిన ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు, జేడీ ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, భద్రాచలం పేరు ని నలు దిక్కు లా చాటుతున్నారని కొనియాడారు. ఈ




కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, సునీత, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





**భద్రాచలం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం మండలంలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదప్రజలకు పోష్టకాహారం అందించాలని ఉద్దేశంతో ఈరోజు నుంచి ప్రతి ఒక్క రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు చేతుల మీదు పేదప్రజలకు పంపిణీ ప్రారంభించారు. ఇది పేద ప్రజల ప్రభుత్వం అని మరో మారు నిరూపించారని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు

# భద్రాచలంలో హీరో రోషన్ సందడి



**భద్రాచలం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో కోర్ట్ సినిమా హీరో రోషన్ సంధడి చేసారు. తన స్వస్థలం భద్రాచలం కావటంతో ఈరోజు తన బంధువుల దగ్గరికి తనకి అత్యంత ఆప్తులు, తనకి డ్యాన్స్‌లో ఓనమాలు నేర్పించిన సినిమా కొరియోగ్రాఫర్ రాజేష్ తమ్మళ్ల కుటుంబాన్ని కలిసి చిననాటి స్మృతులను నెమరువేసుకున్నాడు. ఈ సందర్బంగా రాజేష్ దంపతులు హీరో రోషన్‌ని అభినందిస్తు జ్ఞాపికని అందజేసారు..ధీనితోపాటు హీరో రోషన్ తన బంధువులను, ఫ్రెండ్స్ ని కలిసి అంధరిని ఆప్యాయాంగా పలకరిస్తు సినిమా సక్సెస్ కి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసాడు

# పశువుల కాపరి రాముడిని చితకబాదిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**వీపనగండ్ల నవభూమి:**-వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో రాముడు అనే దళితుని కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర సహకార దర్శి డి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. పొలం దగ్గర పశువులు గడ్డిమేస్తూ తన పొలంలో చేనును తిన్నాయన కోపంతో గ్రామానికి చెందిన బండారి కృష్ణయ్య అనే వ్యక్తి మీసాల రాముడు మీద దాడి చేసి అతని రెండు పళ్ళు ఊడిపోవడానికి, తీవ్రంగా గాయపడడానికి కారణమైన కృష్ణయ్యను కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితుని వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుల సలహా మేరకు రెండు నెలలు విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు

# వెంకటేశ్వరుని సన్నిధిలో ఘనంగా సౌభాగ్యలక్ష్మి వ్రతం





**ఎర్రుపాలెం, నవభూమి,ఏప్రిల్ 1:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ విశ్వవసు నామ సంవత్సర వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సౌభాగ్య లక్ష్మీ వ్రతంను ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,అర్చకులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు,ప్రాత:కాల అర్చనలు,అనుష్టాన ములు,మండపారాధన,మన్యసూక్త హెూమము నిర్వహించారు.స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.సాయంత్రం 5-30 నిమిష ముల నుండిఅశ్వవాహనంపైస్వామివారు ఉభయ దేవరులైన అలివేలుమంగ పద్మావతి సమేతుడై గిరిప్రదక్షిణ గావించరు.ఈ గిరిప్రదక్షిణలో జమలాపురం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం సభ్యులు కోలాటం నిర్వహించారు. సాయంత్రం 7-30 నిమిషములకు సామూహిక సౌభాగ్యలక్ష్మి వ్రతములు నిర్వహించడంజరిగింది.ఇట్టి వ్రతములలో గ్రామంలోని మహిళాలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సౌభాగ్యలక్ష్మివ్రతము ఆచరించరు.రాత్రికి సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లోఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు,ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ఆలయ పర్యవేక్షరాలు విజయకుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య,ఉప ప్రధాన అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ దంపతులు,అర్చకులు రాజీవ్ శర్మ, వెంకటరమణ,రఘురామకృష్ణ శాస్త్రి, సాయి శ్రీధర్,రామకృష్ణ శాస్త్రి,సిబ్బంది, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## కాకర వాయి యాదవ సంఘం ఆధ్వర్యంలో
# 3న దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 1 నవభూమి-** తిరుమలయపాలెం మండలం కాకరవాయి గ్రామపంచాయతీలో ఏప్రిల్ మూడవ తారీఖున దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా కాకరవాయి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నాటి నిజాం ప్రభుత్వాన్ని నిజాం ప్రభుత్వం యొక్క అరాచకాన్ని రజాకారుల దురాగతాలను నిరసిస్తూ ఆనాటి దొర విసునూరు దేశముఖ ఆగడాలను అంచి వేయడానికి కడివెండి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రమంలో ముందు వరుసలో నిలిచాడు మన దొడ్డి కొమరయ్య దొరపెత్తందార వ్యవస్థపై దొర దొర ఆగడాలను వారిని విచ్ఛిన్నం చేయడం కోసం కాల్పులు జరపగా తూటాలకు బలిఐ నేలకొరిగాడు మన దొడ్డి కొమరయ్య అలాంటి మన దొడ్డి కొమరయ్య స్ఫూర్తి చిహ్నంగా కాకరవాయి గ్రామంలో విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరు చైతన్ ఇవ్వాలని తన మరణంతో తెలంగాణ రైతాంగ సాహిత పోరాటం మొదలై తన మరణంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలై దొరల గడియలను కూల్చివేసింది భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడుగా చర్చ పుటల్లో నిలిచిన దొడ్డి కొమరయ్య ని స్మరించుకుంటూ మన కాకరవాయి గ్రామంలో దొడ్డి కొమరయ్య ప్రతిష్టింపజేసి వారి ఆశయాలను కొనసాగించాలని తెలియజేస్తున్నాను. కావున ఇదే పిలుపుగా భావించి



మండలంలోని ప్రతి ఒక్కరూ యాదవ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కాకరవాయి యాదవ సంఘం గ్రామ కమిటీ కోరుతున్నాయి ఇట్టి దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సంగం రెడ్డి పృధ్వీరాజ్ యాదవ్ ( తెలంగాణ కాంతి దల్ వ్యవస్థాపక అధ్యక్షులు) విచ్చేయుచున్నారు కూరాకుల నాగభూషణం యాదవ్ ,పగడాల నాగరాజు యాదవ్, మేకల మల్లి బాబు యాదవ్, దుబ్బాకుల శ్రీను, యాదవ్, ఎన్నబోయిన ,రమేష్ యాదవ్ ,చిట్యాల శ్వేత ఐలమ్మ (చాకలి ఐలమ్మ మనవరాలు )ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించువారు కాకరవాయి యాదవ సంఘం సభ్యులు యాదవ సంఘం అధ్యక్షులు బోరా లింగయ్య యాదవ్ తెలిపినారు

# రూరల్‌లో పలు షాపులను తనిఖీ చేసిన డిఎస్ఓ

**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 1:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమాన్ని డిఎస్ఓ చందన్‌కుమార్ తనిఖీ చేశారు. మండల పరిధిలోని పలు షాపులను మంగళవారం సాయంత్రం సివిల్ సప్లయ్ డిటీ విజయ్‌బాబుతో కలిసి పెద్దతండాలోని రేషన్ షాపును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నబియ్యం పథకాన్ని లబ్దిదారులు అందరూ వినియోగించుకోవాలన్నారు. డీలర్లు షాపులను సకాలంలో ఓపెన్ చేయాలని సూచించారు. చివరి తేదీ వరకు బియ్యం పంపిణీ చేయాలని, అంతే కాకుండా కార్డు దారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు



# అర్చకులు ఆధ్యాత్మికతను పెంపొందించాలి

**పరిగి,ఏప్రిల్ 1 (నవభూమి):**-దేవాలయ అర్చకులు ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేయాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు లోకుర్తి జయ తీర్థ చారి పిలుపునిచ్చారు. మంగళవారం దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని డిడిఎన్ఎస్ ప్రధాన కార్యదర్శి కరణం శ్రీకాంత్ నివాసంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిడిఎన్ఎస్ అర్చకులు దేవాలయాల సుచి శుభ్రత పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా భక్తి భావన పెంపొందించాలని అన్నారు.అర్చకులు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ సంఘటితంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు.ధూప దీప నైవేద్య అర్చక సంఘం లో సభ్యత్వ నమోదు చేయించేందుకు కార్యవర్గ సభ్యులు సన్నార్థం కావాలని పిలుపునిచ్చారు. అర్చకులు ఉన్నతికి కార్యవర్గం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిడిఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ రామ్, ప్రధాన కార్యదర్శి కరణం శ్రీకాంత్,సభ్యులు నటరాజ్ స్వామి, జె.సత్యనారాయణ రావు,తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం





**బూర్గంపాడు ఏప్రిల్ 1 నవభూమి:** పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందజేస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకున్న నేపథ్యంలో సీఎం చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ బూర్గంపాడు మండల నాయకులు సారపాక సెంటర్లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో రేవంత్ రెడ్డి ముందంజలో ఉన్నారని ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తూ సంక్షేమ పథకాలు అందజేస్తున్న నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుర్గంపూడి కృష్ణారెడ్డి ఇంగువ రమేష్, చల్ల వెంకట్ నారాయణ, చక్రవర్తి వారాలు వేణు, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, బద్దం రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు



**ఎరుపాలెం, నవభూమి, ఏప్రిల్ 1:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సన్న బియ్యం పథకమునుమంగళవారం వివిధ గ్రామాలలోని రేషన్ షాపులో వద్ద మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ప్రతి పేదవారు సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా సన్నబియ్యం అందించాలని గొప్ప ఆలోచన చేసి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉగాది పర్వదినాన ఈ పంపిణీ కార్యక్రమానికి ఇప్పటికే శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,మీడియా సెల్ చైర్మన్ మల్లెల లక్ష్మణ రావు,పంబి సాంబశివ రావు,షేక్ జానీ బాషా,దేవరకొండ రాజీవ్ గాంధీ,కంచర్ల వెంకట నరసయ్య,గుడేటి బాబురావు,దేవరకొండ శ్రీనివాసరావు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి హనుమకొండ భార్గవ్,బుర్ర నారాయణ, దేవరకొండ రవి,నంద్రు జనార్ధన్,దేవర కొండ ఏడుకొండలు,దూపుకుట్ల పుల్లా రావు,మేరీ చెన్నయ్య,సగ్గుర్తి కిషోర్, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు,సగ్గుర్తి వరుణ్,తదితర నాయకులు పాల్గొన్నారు

# కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఎల్లవేళలా సిద్ధం

## ■ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు








**పాల్వంచ ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాల్ థియేటర్ ఆవరణలో నిర్వహిస్తున్న ఉగాది సంబరాల లో రెండవ రోజైన సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అయన ముఖ్య అతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి పాల్వంచ కళా పరిషత్ సేవాసమితి ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా ఉగాది సంబరాలు నిర్వహించడం పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, వాటికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరుగున పడుతున్న వేళ ఉగాది పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేయడం కొత్తగూడెం, పాల్వంచ ప్రజల అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో కళాకారులకు పెద్ద పీట వేసే విధంగా తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. సనాతన ధర్మాన్ని, సంప్రదాయాలను కాపాడటంలో ప్రతిఒక్కరు ముందుండాలన్నారు. ఈ సంవత్సరమంతా వ్యాపార అభివృద్ధిలో, అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అయన ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజుగౌడ్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ యుగేందర్ రెడ్డి,డాక్టర్ బుచ్చయ్య చౌదరి, రోషయ్య చౌదరి, లింగమూర్తి, పుర ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పలువురిని ఆకట్టుకున్నాయి.

# సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ ఏర్పాట్లు

## ■ పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవమునకు విచ్చేసే ప్రముఖులకు, భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరు ఇబ్బందులు పడకుండ మొట్ట మొదటి సారిగా ఫాగ్ మీస్ట్ ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలంలోని స్వామి వారి కళ్యాణం జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణం కొరకు జరుగుతున్న ఏర్పాట్లను ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన పరిశీలించారు. వివిఐపీలు, వీఐపీలు మరియు భక్తులు కూర్చొని స్వామి వారి కళ్యాణం అందరికీ కనిపించేలా తిలకించే విధంగా ప్రదేశాలను సెక్టార్లవారీగా ఏ విధంగా ఏర్పాట్లు చేయాలో అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలకు వివిఐపి, విఐపి లతోపాటు దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ప్రశాంతంగా కళ్యాణం, పట్టాభిషేకం వీక్షించడానికి మిథిలా స్టేడియంలోని సౌకర్యాలు ఈనెల 5వ తారీఖు వరకు పూర్తి పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, భక్తులకు మంచినీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ మరియు వై టి సి, స్వచ్ఛంద సంస్థల ద్వారా భద్రాచలంలోని స్వామివారి కల్యాణ మండపంతో పాటు ముఖ్య కూడళ్ళలో వాలంటీర్స్ ద్వారా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని, భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామని, వచ్చే భక్తులు భద్రాచలం పట్టణాన్ని కలుషితం చేయకుండా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకొని ఎక్కువ శాతం పేపర్ బ్యాగులను ఉపయోగించాలని, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, భద్రాచలం పట్టణంలో మరియు గోదావరి ఘాటు దగ్గర, టౌన్ పాయింట్లలో టాయిలెట్లు ఏర్పాటు చేశామని, భక్తులు సెద తీరడానికి అన్నిచోట్ల టెంట్లు, చలువ పందిళ్లు నిర్మాణం చేపట్టామని, భక్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామపంచాయతీ ద్వారా డస్ట్ బిన్లు ఏర్పాటు చేశామని, పంచాయతీ సిబ్బంది చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా అన్నిచోట్ల సిబ్బందిని అందుబాటులో ఉంచామని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి దర్శనాన్ని చేసుకొని తీర్థ ప్రసాదాలు అందుకొని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అధికారులందరూ మీకు సహాయ సహకారాలు అందిస్తారని, భక్తులు కూడా తొందరపడకుండా అధికారుల సూచనలు పాటించి వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి,తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మయ్య, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏవో గన్యా, మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం





**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 1 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదేశానుసారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబొయిన నాగేశ్వరావు, వేంకటేశ్వర్లు, గాలం కటం రాజు, యువ నాయకులు గాలం నాని నారాయణ రావు, ఎమ్మెల్యే జారే అభిమాని కొంద్రు రత్నం బాబు, సావలం కృష్ణ, సోయం రమేష్, మెచ్చు సురేష్, మాడివి నాగరాజు, తాటి కృష్ణ, తాటి శివ, తాటి బాబు, సొయం ధర్మరాజు, తాటి ప్రసాద్, పొట్ట రాంబాబు, సవాళం వెంకటేష్, కుంజా రాజమ్మ, సెల్సుమెన్, యువకులు మహిళలు పాల్గోన్నారు.

## సింగరేణి చైర్మన్ బలరాంకు ఘన సన్మానం



**కొత్తగూడెం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** సింగరేణి 136 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటిసారి దళిత బిడ్డకు డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ కి చీఫ్ మెడికల్ ఆఫీసర్గా పదోన్నతి కల్పించడం పట్ల సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు కురి రాజేశ్వరరావు,అధ్యక్షులు బొంకురి మోహన్,ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గ ప్రసాద్,కేంద్ర కమిటీ నాయకులు అడకారపు చంద్రమౌళి,సెంట్రల్ కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొత్తగూడెం రీజియన్ నాయకులు ఎం మధు కృష్ణ వివిధ ఏరియాల నాయకులు మంగళవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. సిఎంఓ అధికారి ఎంపికలో సీనియార్టీ,నిజాయితీ ని పరిగణలోకి తీసుకొని డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను ఎంపిక చేయడం పారదర్శకతకు నిదర్శనంగా కొనియాడారు. సింగరేణిలో అన్ని వర్గాల ఉద్యోగులకు సముచితమైన స్థానాలు కల్పించడంలో సి ఎం డీ బలరాం ముందు వరసలో ఉంటారని ఆయన సారథ్యం లో సంస్థ అభివృద్ధి వైపు దూసుకుపోతుంది అన్నారు.

## సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్గా డా. కిరణ్ రాజ్

**రామగిరి ఏప్రిల్ 01 నవభూమి:**-సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా ప్రమోషన్ పొంది మెయిన్ హాస్పిటల్ కొత్తగూడెం వెళ్తున్నటువంటి డా. కిరణ్ రాజ్ ని ఐఎన్టియుసి ఆర్జీ-3 తరఫున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఫ్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, జిఎం కమిటీ నెంబర్ ఎల్లంకి రామారావు, బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్, సెంట్రల్ సెక్రటరీ మడ్డి రాజకుమార్, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బత్తుల రమేష్, ఓసి-2 ఫిట్ సెక్రటరీ కె ఎన్ చారి ఓసి-1 ఫిట్ సెక్రటరీ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ మ్యూజియంలో కళాఖండాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** ఆదివాసి గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా నేటి యువతరానికి పాతకాలపు కట్టుబాట్లు వారి జీవన శైలి తెలుసుకొని ఆచరించే విధంగా మరియు భద్రాచలం స్వామివారి కళ్యాణానికి వచ్చే భక్తులు గిరిజనుల జీవనశైలి తెలుసుకునే విధంగా గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన సందర్శించి మ్యూజియంలో గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కల్చర్కు సంబంధించిన కళాఖండాలను పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తాతల కాలం నాటి పాత తరం గిరిజనుల ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, అడవులనే నమ్ముకొని జీవించిన విధివిధానాలను నేటి గిరిజన యువత అవగాహన కల్పించుకొని ఆచరించే విధంగా మ్యూజియంలో పొందుపరిచిన ప్రతి కళాఖండాలు చూపరులకు ఆకట్టుకునే విధంగా ఉన్నాయని అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఖండాంతరాలకు తెలిసే విధంగా గిరిజన మ్యూజియమును శ్రీరామనవమి రోజున ప్రారంభిస్తున్నామని, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులు మ్యూజియం కూడా సందర్శించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ సందర్శకులకు ఆకట్టుకునేలా మ్యూజియంలోని ప్రతి కళాఖండాలను చూపరులకు ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేశామని, గిరిజనుల సాంస్కృతికి సాంప్రదాయాలు మరియు గిరిజనులు వేటాడే పద్ధతి, వారి జీవన విధానాలు, పల్లె ప్రాంతాలలో పంచాయతీల కు సంబంధించిన రచ్చబండ, గిరిజన తెగలకు సంబంధించిన దేవతా



మూర్తులను మరియు పూజా విధానం, పాతకాలపు ఇండ్లు, వారి ఆయుధాలు అన్ని మ్యూజియంలో పొందుపరిచామని, కళలకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను కూడా ఏర్పాటు చేశామని, మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకుల కొరకు చిన్నపిల్లలకు బోటింగ్ సౌకర్యం కల్పించామని, చిన్నపిల్లలు ఆడుకునే క్రీడా స్థలంతో పాటు సందర్శకులు ఆదివాసి గిరిజనుల వంటకాలు చవి చూడడానికి స్టాల్స్ ఏర్పాటు చేశామని, మ్యూజియం సందర్శించిన పర్యాటకులు సేద తీరడానికి పార్కును కూడా సిద్ధం చేశామని, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను టూరిజం స్పాట్గా చేయడానికి అన్ని హంగులతో ఈ మ్యూజియంను సర్వ సుందరంగా విద్యుత్ కాంతులతో అలంకరించామని, సందర్శకులు తప్పకుండా ఈ మ్యూజియంను సందర్శించి ఆదివాసి గిరిజనుల యొక్క సాంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవడంతో పాటు ఎటువంటి కల్తీ లేని గిరిజనుల వంటకాలను తనివి తీర చవి చూసి సంతోషంగా వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, తాసిల్దార్ శ్రీనివాస్, మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పేద ప్రజలకు వరం

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- పాండురంగాపురంలో సన్న బియ్యం పంపిణిని ప్రారంభించిన కొత్వాల





**పాల్వంచ ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** సన్న బియ్యం పంపిణి పేదప్రజలకు ఒక వరం అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురంలో తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణి పథకాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల ఆరు గ్యారంటీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చౌక దుకాణాలలో గతంలో పంపిణి చేస్తున్న దొడ్డు బియ్యం బదులుగా, సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్ధానాలను ఒక్కోటిగా నెరవేరుస్తున్నదని అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడానికి కసరత్తు జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని అన్నారు. రాష్ట్ర ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ సుంకర శ్రీనివాసులు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నళిని, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోందం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ ఆడెపు చిన్న వెంకట్రామయ్య, మాజీ సర్పంచ్ అజ్మీరా జగదీష్, కాంగ్రెస్ నాయకులు ఆచార్యులు, పైడిపల్లి మహేష్, వై వెంకటేశ్వర్లు, సామా వెంకట్ రెడ్డి, మల్లం వెంకన్న, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఇస్లావత్ లాలు, ఉండేటి శాంతివర్ధన్, షేక్ షఫి, పాకలపాటి రోశయ్య చౌదరి, వాంకుడోత్ చిన్న వీరు, బానోత్ సక్రు, గుగులోత్ భద్రి, బానోత్ లీల, జక్కుల యలమంచమ్మా తదితరులు పాల్గొన్నారు.